## ఎస్ఐ సతీష్ రెడ్డి దమన కాండకు బలైన సూర్య నాయక్



- ఎస్ఐ కొట్టడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ
- పోలీస్ స్టేషన్ నుండి పరారైన ఎస్ఐ
- దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో మృతదేహం
- ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు, బంధువులు
- అన్నదమ్ముల భూ వివాదంలో ఎస్ఐ అత్యుత్సాహం

5లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 11, డిసెంబర్ 2023 | 8 పేజీలు






- పెట్టుబడి సాయం కోసం రైతన్న ఎదురుచూపులు
- వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్న రైతన్న

## యాసంగి వ్యవసాయ పనులకు

# శ్రీకారం



**ప్రభాతవార్త, సూర్యాపేట :** వానాకాలం వ్యవసాయ పనులు పూర్తై పంట చేతికి రావడంతో యాసంగి వరి సాగుపై రైతులు దృష్టిసారించారు. గ్రామాల్లో పనులు ఊపందుకున్నాయి. వ్యవసాయ పనులు తక్కువ సమయంలో పూర్తిగావించేందుకు రైతులు యంత్రాలను విరివిగా వాడుతున్నారు. గ్రామాల్లో కూలీల కొరత తీవ్రంగా ఉంది. పలు గ్రామాల్లో కూలీలు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు పూర్తిగావించడం జాప్యం జరుగుతుండడంతో యంత్రాలను వినియోగించక తప్పడం లేదు. నాట్లు వేసే యంత్రాలను సైతం ఉపయోగిస్తున్నారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. నవంబర్ మొదటి వారంలో కొందరు రైతులు నారు మళ్లు పోశారు. ప్రస్తుతం నాట్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ బావులు, బోర్లు, సాగర్ ఎడమ కాలువ కింద సైతం పనులు కొనసాగుతున్నాయి. 2వ పేజీలో...



## సచివాలయంలో పదవీ భాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలోని 5వ అంతస్తులోని రూమ్ నెంబర్11లోని తన కార్యాలయంలో అధికారికంగా పదవీ భాధ్యతలు స్వీకరించారు. ముందుగా వేదపండితులు నిర్వహించిన పూజల అనంతరం సరిగ్గా ఉదయం తొమ్మిదిన్నరకు భాధ్యతలు స్వీకరించి, మొత్తం తొమ్మిది నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై మంత్రి సంతకాలు చేశారు.

8వ పేజీలో...

## హైద్రాబాద్ దొంగ కోసం

# పూణే పోలీసులు







- దొంగిలించిన బంగారం కోసం దేవరకొండకు వచ్చిన పూణే పోలీసులు
- దేవరకొండ పట్టణంలో ఓ వ్యక్తికి అమ్మినట్లు సమాచారం
- పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్‌లాడ్జిలో ఉంటూ రెండు రోజులుగా విచారణ
- బంగారం విలువ 3కోట్ల అంచనా
- బంగారాన్ని రికవరీ చేశారా లేదా వివరాలు తెలియాల్సి ఉంది

2లో...

## ఎమ్మెల్యే కార్యాలయం

# ప్రజా సేవకోసమే



- ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తాం
- ప్రతి ఒక్కరూ సమస్యలు చెప్పుకోవడానికి 24గంటలు తెరిచే ఉంటుంది
- ప్రతీ నిముషం సేవకుడిగా, ప్రజలకోసం
- అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

2 లో..

# యాసంగి వ్యవసాయ పనులకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా వ్యవసాయ బోర్లు, బావుల కింద యాసంగి వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. సాగర్ ఎడమ కాలువ కింద నీరు చేస్తారా అనే సందేహం రైతుల నుండి వ్యక్తమవుతుంది. వానాకాలంలో కొందరు రైతులు ఎడమ కాలువ కింద నాట్లు వేయకుండా భూములను బీళ్లుగా ఉంచారు. యాసంగిలో పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం కాకపోవడంతో ఆలోచనలో పడ్డారు. సాగర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పూర్తి స్థాయిలో లేకపోవడంతో నీటి విడుదల సందేహంగానే ఉంది. దీంతో రైతులు ఏమీ పాలుపోని స్థితిలో ఉండిపోయారు. బోర్లు, బావుల కింద మాత్రం పనులు ముమ్మరం చేశారు. వెదజల్లే పద్ధతిలో పెట్టుబడి తగ్గడంతో పాటు అధిక దిగుబడి పొందవచ్చనే ఉద్దేశ్యంతో రైతులు పనులు కొనసాగిస్తున్నారు. వానాకాలంలో వాతావరణంలో మార్పు, తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంట దిగుబడి తగ్గింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా పూర్తి స్థాయిలో గ్రామాల్లో ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టిన పెట్టుబడి పూడక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ యాసంగిలో కూడా సాగు నీటి సౌకర్యం కలగకపోతే నష్టపోతామని భయాందోళన చెందుతున్నారు. సాగు నీటి సదుపాయం లేని ప్రాంతాల్లో భూములను బీళ్లుగా ఉంచేందుకు రైతులు సిద్ధమయ్యారు. యాసంగిపై కొండంత ఆశ పెట్టుకున్న రైతాంగానికి పరిస్థితులు ఎంత మేరకు అనుకూలిస్తాయో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా పెట్టుబడి సాయంకై రైతులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని అందులో భాగంగానే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఎకరానికి రూ. 7500 చొప్పున ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం ఎకరానికి రూ. 5 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించిన సంగతి తెలిసిందే. నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ముందుగా ఎకరానికి రూ. 4 వేల చొప్పున బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేసింది. రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఎకరానికి రూ. 5 వేలకు పెంచింది. రెండు సీజన్లకు ఎకరానికి రూ. 10 వేలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందించగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎకరానికి రూ. 15 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. యాసంగి సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పెట్టుబడి సహాయానికై ఎదురుచూస్తున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న క్రమంలో రైతులకు పెట్టుబడి అవసరం. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, నాట్లు వేసే కూలీల ఖర్చు అవసరం ఉన్నందున పెట్టుబడి సహాయం అందజేయాలని రైతులు కోరుతున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా ఈ విషయంలో డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. లబ్ధిదారుల సంఖ్య కూడా పెరగడంతో నిధులు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. ఈ యాసంగి వరి సాగుకు విత్తనాలు కూడా అందజేయకపోవడంతో రైతులు బయట అధిక ధరలు చెల్లించి విత్తనాలు కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో రైతులకు విత్తనాలు అందజేసే విషయాన్ని పట్టించుకోకపోవడంతో రైతులే సిద్ధం చేసుకున్నారు. యాసంగి వ్యవసాయ పనులను ప్రారంభించారు. మరో 20 రోజుల్లో యాసంగి వ్యవసాయ సాగు పనులను పూర్తి చేసే దిశగా రైతులు చర్యలు తీసుకుంటున్నారు.

# మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పసుల అశోక్



నూతనకల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నల్గొండ నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్ శనివారం మంత్రి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలందరికి అందేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు.

# హైద్రాబాద్ దొంగ కోసం పూణే పోలీసులు

మొదటి పేజీ తరువాయి

దేవరకొండ,10డిసెంబర్,ప్రభాతవార్త: పోలీస్ ఎక్కడైనా పోలీసే.రాష్ట్రం మారినంత మాత్రాన పోలీస్ కాకుండా పోతాడా అనుకోని పూణేకు సంబంధించిన పోలీసులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి దొంగిలించబడిన బంగారాన్ని రికవరీ చేద్దామనుకున్నారు. బంగారం చోరీ దొంగను వెతుకుంటూ వచ్చి హైద్రాబాద్‌లో పట్టుకున్నారు.

పూణేలో చోరీ చేసిన బంగారాన్ని ఎక్కడ అమ్మావో చెప్పాలని పూణే పోలీసులు ఒత్తిడి తేవడంతో నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణానికి చెందిన ఓ బంగారు నగల వ్యాపారికి అమ్మినట్లు చెప్పాడు.దీంతో వారు ఆ బంగారాన్ని రికవరీ చేద్దామని నిందితుడిని పట్టుకుని దేవరకొండ పట్టణానికి వచ్చారు.ఆ దొంగ చెప్పిన ఓ వ్యక్తిని బంగారం గురించి విచారణ చేసినట్లు సమాచారం. కానీ ఆ వ్యక్తి ఎలాంటి సమాధానం ఇచ్చాడు.పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ లాడ్జిలో 2 రోజులుగా ఎం జరిగిందో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.చోరీకి గురైన బంగారం ఎంతనే సరైన సమాచారం లేదుగాని వాటి విలువ దాదాపు 3కోట్లవరకు ఉంటుందని సమాచారం. దొంగిలించిన దొంగ దేవరకొండలో బంగారం విక్రయించినట్లు చెప్పడంతో పూణే పోలీసులు దేవరకొండకు చేరుకుని దేవరకొండ పోలీసుల సహకారంతో బంగారం దొంగ వద్ద బంగారం కొనుగోలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయించారా అని ఈ విషయంపై ఆదివారం ఉదయం దేవరకొండ పోలీసులను ఓ విలేకరి అడగగా , నిజమే అని వారితో మాట్లాడటం కూడా జరిగిందని సమాధానం ఇచ్చారు.

అలాగే బంగారం కొనుగోలు చేసిన వ్యక్తి పని చేస్తున్న దుకాణానికి వెళ్లి ఆడగగా, ఇది వాస్తవమే అన్నారు. కానీ పోలీసులు, ఆ వ్యక్తి చెప్పిన మాటలు వేరువేరుగా ఉన్నాయి. ఏది ఏమైనా ఈ చోరీ కేసులో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారా...తప్పించే ప్రయత్నం చేస్తున్నారా...పూణే పోలీసులు దేవరకొండ పట్టణంలోనే ఉన్నారా, వెనుదిరిగి పూణేకు వెళ్లారా ...అసలు ఎం జరిగిందో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది



ఆత్మకూర్ఎస్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆత్మకూర్ఎస్ మండలం పాత సూర్యాపేట స్టేజ్ వద్ద గల శ్రీ సంతోషి రూప దేవి ఫల వృక్ష క్షేత్రంలో కార్తిక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కార్తిక మాసంలో కార్తిక వన సమారాధన ఎంతో విశేషమైనదని తెలిపారు. ఈ సందర్భంగా గోపూజ, పార్థివ లింగాభిషేకం, శ్రీ గంగానది దీపోత్సవం, 108 శివ లింగాలతో ఏర్పాటు చేసిన రుద్రాభిషేకంలో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో సామూహిక శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నుకా వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్, పులిగిల్ల అర్జున్ గుప్తా కౌన్సిలర్ వెలుగు వెంకన్న, సంతోషి, వన సమారాధన కన్వీనర్లు, కొత్త మల్లికార్జున్, బోనగిరి విజయ్‌కుమార్, గోపారపు రాజు, కమిటీ పబ్బా ప్రకాశ్, సోమా శ్రీశైలం, బెలిదే అశోక్, బ్రహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, యమా వెంకటేశ్వర్లు, పాలవరపు రామ్మూర్తి తాళ్లపల్లి రామయ్య, మహంకాళి ఉపేందర్, బ్రహ్మాండ్లపల్లి బాల చంద్రుడు, రామ్‌కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, శివప్రసాద్, రవిశంకర్, సురేష్, దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, బట్టరం వంశీ కృష్ణ శర్మ, దురదీక్షపూచార్యులు, జగదీశ్వర్, కనక రత్నం, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సేవకోసమే

ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తాం

ప్రతి ఒక్కరూ సమస్యలు చెప్పుకోవడానికి 24గంటలు తెరిచే ఉంటుంది

ప్రతీ నిముషం సేవకుడిగా, ప్రజలకోసం

అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలి

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ,10డిసెంబర్,ప్రభాతవార్త : ప్రతీ పేదవాడు, సామాన్యుడు ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి తమ సమస్యలు చెప్పుకోవడానికి 24గంటలూ తెరిచే ఉంటుందని ,ఎమ్మెల్యే కార్యాలయం అందరి ప్రజా సేవకోసమేనని, ప్రభుత్వం ఇచ్చే ప్రతి కార్యక్రమం సేవకుడిగా, ప్రతి నిముషం ప్రజలకోసం పని చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రాజీవ్ లోగో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం బస్‌డిపోవద్ద యువతులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకాన్ని బస్సును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ,మహాలక్ష్మి పథకాల ద్వారా సేవలు అందించాలనే లక్ష్యంతో గొప్ప మనసుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో శనివారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. యువతులు, మహిళలు రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ ,ఆర్డినరీలలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇకనుంచి 5 లక్షలనుండి 10 లక్షల రూపాయల వరకు వైద్యఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ప్రజలకోసం సోనియాగాంధీ 6గ్యారెంటీలను ఇచ్చారని గుర్తు చేశారు. 6గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని అన్నారు. బాలు నాయక్ పేదవాడు అని ప్రజలు దీవించారని, ఆ లక్ష్యంతోనే పని చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యం కోసం పేద ప్రజలు భూమి అమ్ముకున్న రోజులు ఉన్నాయని అన్నారు.ధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. మహిళల కోసం ప్రారంభించిన ఉచిత బస్సు సర్వీసులో ఎమెమల్యే బాలు నాయక్ కొంత దూరం ప్రయాణించారు. అక్కడినుండి తిరిగి తన క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జాలే నరసింహరెడ్డి, అల్లంపల్లి నరసింహా, నల్లగాసు జాను యాదవ్, వడ్త్యా దేవేందర్ నాయక్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రామ్ సింగ్ నాయక్, ఆసుపత్రి సూపరిండెంట్ రాములు నాయక్ , వివిద మండలాల ప్రజా ప్రతినిధులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎంపిటిసి హర్షిణి

రామన్నపేట,

డిసెంబరు10 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని స్థానిక ఎం.పి.టీ.సి వనం హర్షిణీచంద్రశేఖర్ ఆదివారం ఆయన నివాసంలో కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అందుకొని నల్లగొండ ఉమ్మడి జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలని కోరినట్లు తెలిపారు. మండలంలో పెడింగ్లో ఉన్న రోడ్ల రిపేరును త్వరితగతిన పూర్తి చేయించాలని కోరగా మంత్రి కోమటిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

# విద్యార్ధులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలి - పివైఎల్

*గరిడేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

విద్యార్థులందరికి ప్రభుత్వం ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి కోరారు. ఎలాంటి లింగభేదం లేకుండా విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలంటు ఆదివారం వెలిదండలో పివైఎల్,పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలి నిర్వహించారు. ముందుగా మాజి సర్పంచు మాశెట్టి అంజయ్య ర్యాలిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆహంకారం, నియంతృత్వం తారాస్థాయికి చేరడం, విద్యార్థి, నిరుద్యోగుల,ప్రజాసమస్యలను విస్మరించడంతో రాష్ట్రంలో అధికారం కోల్పోయిందన్నారు. నిరుద్యోగులను, విద్యార్థులను విస్మరిస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతం పలికారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నింటిని చిత్తశుద్ధితో అమలుచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు బస్‌పాస్ చార్జీలు విపరీతంగా పెంచడంతో తగ్గించాలని వివిధ సందర్భంలో ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని



గుర్తుచేశారు.నూతన ప్రభుత్వంలో లింగభేదం లేకుండ విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఖాళి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కార్య క్రమంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కామళ్ల సుందరయ్య,జిల్లా నాయకులు కారింగుల నాగరాజు, పిడిఎస్‌యు జిల్లా నాయకులు కామళ్ల బాలు, ఉదయ్,నరేష్, యశ్వంత్, చరణ్, అచ్చుత్, నరసింహారావు, శ్రీను, సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బుధవనం శిల్పాలు ఆకట్టుకున్నాయి

## అమెరికా బౌద్ధ పరిశోధకులు భాస్కర్, శ్రీనగేష్

## బుద్ధవనం ప్రత్యేకతలను వివరించిన శివనాగిరెడ్డి

*నాగార్జునసాగర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

బుద్ధవనంలో శిల్పాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని అమెరికా దేశంలో ఉంటున్న బౌద్ధ పరిశోధకులు భాస్కర్, తలాటం శ్రీనగేష్‌లు చెప్పారు. పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా బుద్ధవనం గురించి తెలుసుకున్న వీరిరువురు ఆదివారం నాడు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం బుద్దిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుద్ధవనం బౌద్ధ వారసత్వ థీమ్ పార్కులోని బుద్ధ చరిత్రవనం, జాతకవనం, స్థూపంవనం, శ్రీలంక బుద్ధుని శిల్పం, మహాస్తూపంలోని ఆచార్య నాగార్జున శిల్పం, బుద్ధుని ధాతుపెటికలను, మహాస్థూపం చుట్టూ అలంకరించిన బౌద్ధ శిల్పాల గురించి వారికి వివరించారు. నాగార్జునకొండ పర్యాటకులకు, బుద్ధవనం ప్రత్యేక ఆకర్షణ అని దేశా, విదేశా బౌద్ధ పర్యాటకులను అధిక



సంఖ్యలో రప్పించే పర్యాటక స్థావరమని, మహాయాన బౌద్ధ పరిశోధకుడు భాస్కర్, జెన్ బౌద్ధ పరిశోధకులు శ్రీనగేష్ చెప్పారు. దేశంలోనే విలక్షణంగా తీర్చిదిద్దిన బుద్ధవనం రాగల రోజుల్లో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రం అవుతుందని వారన్నారు. బుద్ధవనంలో మహాస్థూపం కప్పుపై ఆకాశాన్ని సృష్టించిన ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను వారు అభినందించారని ఆయన చెప్పారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదరించాలి

*చిట్యాల,డిసెంబర్ 10,ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదరించాలని మలిదశ ఉద్యమకారులు కోరారు. ఆదివారం స్థానిక పాల శీతలికరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాటం వెంకటేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి సరైన ప్రాధాన్యం ఇచ్చిన కోరారు. ఉద్యమ దశలో కోర్టు కేసులు, లాటి దెబ్బలకు ఎంతో నష్టపోయామని తెలిపారు. ఉద్యమకారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పరిచిన రెండు రోజులలోని రెండు హామీలను అమలుపరచడం హర్షనీయమని అన్నారు.నియోజకవర్గంలోని ఉద్యమ కారులను ప్రభుత్వం పట్టించుకోకున్నా ప్రస్తుతం ఎమ్మెల్యే వేముల వీరేశం అక్కున చేర్చుకొని వారికి కొండంత అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కోనేటి యాదగిరి,జక్కల మల్లేషం, కొండకింది వెంకట్‌రెడ్డి, గోలి మహేష్, కురాకుల సురేష్, ఆరూరిపాండు,చిరగోని గణేష్, మంకాల శ్రీను, సాగర్లనరేష్, మెట్టు అశోక్, నరసింహ, మామిడి స్వామి, ఆవుల సత్య నారాయణ, మేకల రాజేష్, లోడే లింగస్వామి, అసద్ అలీ, గోపగాని వెంకటేశ్,నరసింహ, అచ్చుని వెంకటేష్, కోటం సత్తయ్య, ఉన్నారు.

# వికలాంగులకు ఉచిత సౌకర్యం కల్పించండి

## - గ్రామపంచాయతీలలో వికలాంగుల కోటా తేల్చండి - గిద్దె రాజేష్

*గరిడేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో వికలాంగుల కోటా తేల్చేందుకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపియాదవ్ ఆధ్వర్యంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుర్రం నరేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని, ఎన్నికల్లో హామి ఇచ్చిన మేరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. అన్ని జిల్లాలో ఖాళిగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలని, వికలాంగులకు అట్రాసిటి చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్యబాబు,జిల్లా అధ్యక్షులు కుర్రగోపియాదవ్, నరేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో కోటి దీపోత్సవం

*చౌటుప్పల్, డిసెంబర్, 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసంను పురస్కరించుకుని గాంధీ గ్లోబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో పత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్యలతో పాటు పెద్ద సంఖ్యలో గాంధీ గ్లోబుల్ ట్రస్టు ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



# సీఏం రేవంత్‌ను కలిసి జైవీర్, నియోజకవర్గ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు అదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలను తెలియజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రాహుల్‌రెడ్డి, మేరెడ్డి కేశవరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి కృష్ణవివేక్‌రెడ్డి, మేరెడ్డి అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండల్‌ను పరామర్శించిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన సురభి జానయ్య అల్లుడు నిడమనూరు గ్రామానికి చెందిన నేలపట్ల కొండలు ఇటీవల బైక్‌పై వెళ్తుతూ కొత్తపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై నిమ్స్ అస్పత్రిలో చిక్సి త్స పొందుతున్నాడని వంగాల భాస్కర్‌రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అదివారం పరామర్శించారు. ఈసందర్భంగా అరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు అర్థిక సహాయాన్ని అందజేశారు. అయన వెంట తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ కోఅపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, తేరా అఖల్‌రెడ్డి, పోగుల నాగార్జునరెడ్డి, సురభి సతీష్, అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండలో లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ మహోత్సవం

*సంస్థాన్‌నారాయణపురం డిసెంబర్, 10 ప్రభాతవార్త*



రాచకొండలోని శ్రీ లక్ష్మీనరసి ంహాస్వామి నాలుగో వార్షికోత్స వాల సందర్భంగా ఆదివారం స్వామి వారి కల్యాణోత్స వాలను కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేఊక అలంకరణ తదితర ధారి ్మక కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం అర్చకుల సమక్షంలో కల్యాణ కడు కమనీయంగా నిర్వహించారు. అనంతరం కొయ్యలగూడెం భక్త భృందంచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ గజం గోవర్ధన్ దంపతులు అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, రాజప్ప సమితి సభ్యులు కృష్ణకుమార్, సూరపల్లి వెంకటేశం, కడారి అంజిరెడ్డి, నిమ్మల నాగేష్, వైద్యుల శ్రీదేవి, రాసాల శ్రీకాంత్, రమాదేవి, సలాం, విడమ్, సాయి, కిషోర్, మోఖ్యా నాయక్, జరుకుల భాస్కర్, లక్ష్మణ్, సాదు వెంకన్న, సురక్షితం, లక్ష్మణ్ తదితరులున్నారు.

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డిని కలిసిన

# బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు



**బీబీనగర్, డిసెంబర్, 10 ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదివారం సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో డిసిసి నాయకులు పోట్కోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలక్రిష్ణగౌడ్, చెరుకు అచ్చయ్యగౌడ్, జిట్టా అమరేందర్‌రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, రాము యాదవ్, రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్య, బుచ్చిరాములు, బుయ్య సంతోష్, బండారి వెంకటేశం, సిద్దగోని శ్రీకాంత , రక్తని మల్లేశం, అంబటి నగేష్, న్యాలపట్ల పాండులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కిట్స్ విద్యార్థినిలకు బంగారు పతకాలు



**కోదాడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామలో జరిగిన 4వ జాతీయ కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్ - 2023 పోటీలలో బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. కళాశాలలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం. వైభవి, జి. మనోజలు కరాటే ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించారు. అదే విధంగా టి. భానుప్రసన్న, పి, రాణిలు ద్వితీయ స్థానం సాధించి వెండి పతకాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ తెలిపారు. ఈ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థినిలను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు, ఏవో జి. కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వీరేశం



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి గా పదవీ భాద్యతలు స్వీకరించిన నల్గొండ నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సచివాలయంలోని ఆయన చాంబర్ నందు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశంతోపాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు. మంత్రిని సన్మానించిన ఎంపిపి దంపతులు... అదేవిధంగా మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ దంపతులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతోకలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# దండుమల్కాపురంలోని కాందిశికుల భూమిపై ప్రత్యేక విచారణ చేయిస్తా





### మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

**చౌటుప్పల్, డిసెంబర్, 10 ప్రభాతవార్త :** మునుగోడు నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి తొలి సారిగా చౌటుప్పల్‌కు వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చౌటుప్పల్‌లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. మల్కాపురంలోని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్కారంలోని క్యాంపు కార్యాలయంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం అందించి షాలువాలు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండుమల్కాపురంలోని కాందిశికుల భూములను గత మంత్రి, ఎమ్మెల్యే కలిసి ఖబ్జా చేయాలని చూసిన భూములపై ప్రత్యేక విచారణ చేయిస్తామన్నారు. మునుగోడులో ప్రభుత్వ భూములను ఖబ్జా చేసిన ఏ ఒక్కరిని వదిలేది లేదన్నారు. తనకు భారీ మెజార్టీ ఇచ్చిన మునుగోడు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేకపోవడంతో ఈ ప్రాంతానికి అభివృద్దికి నిధులు తీసుకురాలేకపోయానని, నిధుల కోసం తన పదవిని త్యాగం చేసి బిఆర్ఎస్‌పై కొట్లాడానన్నారు. తన రాజీనామాతో కొంత అభివృద్ధి చోటు చేసుకుందన్నారు. పూర్తి స్థాయిలో ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు భారీ ఎత్తున నిధులు తీసుకువచ్చి పరిస్కరించుకుందన్నారు. రానున్న రోజుల్లో చౌటుప్పల్ వరకు మెట్రో రైల్ విస్తరణ చేపట్టే విధంగా పనిచేసా ్తనన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో పరిశ్రమల కాలుష్యం అధికారంగా ఉందని, కాలుష్యంకు కారణమైన పరిశ్రమలపై ప్రత్యేక చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడి ఈ ప్రాంత రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, కొయ్యడ సైదులుగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, ఉబ్బు వెంకటయ్య, కొసనం భాస్కర్‌రెడ్డి, చింతల సాయిలు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# అధ్వాన్న స్థితిలో బైపాస్ రోడ్లు



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని బైపాస్ రోడ్లు గుంతలమయంగా అధ్వాన్నస్థితికి చేరుకోవడంతో వాహన చోదకులు,ప్రయాణీకులు తీవ్ర అసౌకరా ్యనికి గురవుతున్నారు.నేరేడుచర్ల పట్టణంలో మిర్యాలగూడ-కోదాడ రహదారి నుండి జాన్‌పహాడ్‌రోడ్డు వరకు,జాన్‌పహాడ్ నుండి మిర్యాలగూడ-కోదాడ రహదారి వరకు బైపాస్‌రోడ్లు మండలంలోని ఇతర గ్రామాలనుండి వచ్చే ప్రయాణీకులు ఇతర పట్టణాలకు,గ్రామాలకు వెళ్లడానికి,పట్టణంలోని ప్రజలు సమీప ప్రాంతాలకు వెళ్లడానికి బైపాస్‌రోడ్లు నిరి ్మంచారు.ఈ రహదారులు అడుగడునా గుంతలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇతర గ్రామాల నుండి వచ్చే వాహనచోదకులు పట్టణం లోని దేవాలయాలకు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి, ఫంక్షన్‌హాళ్లకు వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ గుంతలతో అదుపు తప్పి ప్రమాదానికి గురవుతామని ద్విచక్ర వాహనచోదకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.బైపాస్ రహదారులు అధ్వాన్న స్థితికి చేరుకోవడంతో రహదారుల నిర్మాణ లక్ష్యం నెరవేరవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.బైపాస్ రోడ్లు శాశ్వత నిర్మాణం చేపట్టేంతవరకు అయినా ము న్సిపాల్టీ పాలకవర్గం,అధికారులు కనీసం గుంతలనుపూడ్చి వాహనచోదకులను,పాదాచారులను ప్రమాదాలనుండి కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

-రాజీవ్ ఆరోగ్యశ్రీ..మహా అద్భుత పథకం

-అధికారులతో నియోజకవర్గ సమస్యలపై త్వరలో సమీక్ష

-తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు





**తుంగతుర్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష ్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం తుంగతుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ ్యశ్రీ కార్య క్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేసే ప్రతి పథకాన్ని నియోజకవర్గ ప్రజలకు అందుతాయని ఆదిశగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ అందుతుందని, ప్రభుత్వం 5 లక్షల నుండి 10లక్షలకు వైద్య సహాయం అందిస్తుందని పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని వెల్లడించారు. మెనిఫెస్టోలో ప్రజలకు చెప్పిన 6 గ్యారంటీలలో ముందుగా మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలుతో పేదల సంతోషం వెలకట్ట లేనిదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే దిశగా తుంగతుర్తి, మోత్కుర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి రాజీవ్ ఆరోగ్యశ్రీ గోడ పత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. పిల్లల చదువులు దృష్ట్యా గొట్టిపర్తికి పల్లెవెలుగు బస్సు కోసం ముందుగా ఆర్‌టిసి అధికారులకు దరఖాస్తు అందజేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. గతంలో నేను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా గుండె ఆపరేషన్ చేయించుకున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశ్వారు. నియోజకవర్గానికి మొదటి సారిగా వచ్చిన శాసనసభ్యులకు ప్రజలు, నాయకులు, ఉద ్యమనాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడి కిరణ్‌కుమార్, డిఎంహెచ్ఓ డా.కోటాచలం, డా.వెంకటరమణ, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

కార్తీక మాసంలో భాగంగా మండలంలోని పలు ఆలయాల్లో ఆదివారం ఆకాశ దీపోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ప్రమిదల్లో ఒత్తులు, నూనె వేసి దీపాలను వెలిగించారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్స వం అత్యంత వైభవంగా చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్య లో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కార్తీక మాసంలో దీపాలను వెలిగిస్తే పుణ్య ఫలితాలు కలుగుతాయనే ఉద్దేశ్యం తో భక్తులు వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రుల వుతున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## మృతుడు వెంకటేశం కుటుంబానికి ఆర్థిక సహాయం

...గౌడ సంఘం


**చండూరు,10డిసెంబర్,ప్రభాతవార్త:**



నిరుపేద కుటుంబానికి చెందిన బోడ వెంకటేశం ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి గౌడ కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం 30వేల రూపాయలు,50కిలోల బియ్యం గౌడ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు గౌడసంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, గౌడ కుటుంబ సభ్యులు బొమ్మగాని కృష్ణయ్య,బోడ వెంకటేశం, బోడ భిక్షమయ్య, మొగుదాల చిన్న దశరథ,అనంతుల అశోక్, పందుల సత్యం, పందుల వెంకన్న, పాలకూరి శీను, చనగాని కిరణ్, బొమ్మగాని కిరణ్, చనగాని శేఖర్,మారగోని ఆంజనేయులు, బోడ శ్రీధర్, బొల్లుపెల్లి శీను, బోడ లింగస్వామి,బోడ మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**చండూరు,10డిసెంబర్,ప్రభాతవార్త:**



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్,నల్లగంటి మల్లేశం, అనంత చంద్రశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక ఆకాశదీపోత్సవములు

**మేళ్లచెరువు డిసెంబర్ 10 ప్రభాతవార్త**

శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీకళ్యాణ వెంకటేశ్వరసా ్వమి ఆలయంలో,శ్రీనగర్ కాలనీలోని శ్రీదేవి భూదేవిసమే త శ్రీకళ్యాణ వెంకటేశ్వరసా ్వమి ఆలయంలో,స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో ఆదివారం కార్తీక మాసోత్స వాల కార్య క్రమాలలో భాగంగా కార్తీక ఆకాశ దీపోత్స వములు, దీపప్రార్ధనలు, కార్తీ కదామోదర అభిషేకములు, అర్చనలు, గుడిసేవలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కా ర్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, సుదర్శనం ప్రసా దాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కోదాడలో ఘన స్వాగతం

**కోదాడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డికి ఆదివారం కోదాడలో ఘన స్వాగతం లభించింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బైపాస్ రోడ్డు నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా ఆమెను కోదాడకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేసి చూపించామన్నారు. అనంతరం కోదాడ ఆర్టీసి బస్టాండ్‌లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. మహిళలతో కలిసి బస్సు ఎక్కారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి ప్రభుత్వం కల్పించిన రూ. 10 లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రారంభించారు. పలువురు నేతలు ఆమెను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింత



కుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, మండలపు కృష్ణకుమారి, పార సీతయ్య, మహబూబ్‌జానీ, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, దేగబాబు, గరిణె శ్రీధర్, బత్తినేని హనుమంతరావు, కొల్లా కోటిరెడ్డి, షాబుద్దీన్, మల్లీశ్వరి, మంగమణి, చందా నిర్మల, సామినేని ప్రమీల, పబ్బాగీత పాల్గొన్నారు.

# వైభవంగా ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన

**కోదాడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

కార్తీక మాసం చివరి ఆదివారం కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం వైభవంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ పరిధిలోని రామిరెడ్డిపాలెంలో గల నాగుబండి లక్ష్మయ్య తోటలో ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఉదయం నుండి ఆర్యవైశ్య మహిళలు భారీగా తోటకు చేరుకుని కార్తీకమాస వ్రత, ప్రత్యేక పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించు



కున్నారు. ఆవోపా పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ ఆధ్వర్యంలో మహిళలకు, పిల్లలకు వివిధ ఆటల పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు నిర్వహణ కమిటీ వారిచే అందజేశారు. సుమారుగా 4 వేల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు కోలాహలంగా వేడుకగా కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, సంఘ నాయకులు గరిణె శ్రీధర్, యాదా సుధాకర్, వంగవీటి శ్రీనివాస్, పందిరి రఘువర ప్రసాద్, వెంపటి మధు, గరిణె కోటేశ్వరరావు, వాసవి యూత్ క్లబ్ భాద్యు లు అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఓరుగంటి నిఖిల్, యాదా కిరణ్, బెలిదె భరత్, బొడ్ల వశిష్ట, కందిబండ శ్రీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఘన స్వాగతం

**మునగాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

కోదాడ ఎమ్మెల్యేగా అసెంబ్లీ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా కోదాడ నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డికి ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు 65వ నెంబర్ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేసి చూపించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపిపి యలకా బిందు, నాయకులు చింతకుంట్ల లక్ష్మీ



నారాయణరెడ్డి, ఎర్నేని బాబు, వంగవీటి రామారావు, నల్లపాటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, సామినేని ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

**నడిగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**



మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం ముందస్తుగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్యాండిల్ సర్వీస్ ఏర్పాటు చేశారు. ఫాస్టర్ కె. సురేష్ వాక్యోపదేశం చేస్తూ ఏసుక్రీస్తు మానవాళి మధ్య శాంతి, కరుణ, సహోదర ప్రేమను నెలకొల్పేందుకు ఈ లోకానికి వచ్చారన్నారు. క్రిస్మస్ వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. కరుణ, శాంతి, ప్రేమను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, నగేష్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సులను పునరుద్దరించాలి

**నడిగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

గ్రామాలకు పల్లెవెలుగు బస్సులను పునరుద్దరించి ప్రయాణీకులకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు. రా ష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు, బాలికలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడంతో గ్రామాలకు బస్సులను పునరుద్దరించాలని కోరుతున్నారు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాలకు పల్లెవెలుగు బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో బస్సులను నడిపితే సౌకర్యంగా ఉంటుందని అంటున్నారు. మారుమూల గ్రామాల నుండి సూర్యాపేట, కోదాడ వెళ్లాలంటే బరాఖత్‌గూడెం వరకు ప్రైవేట్ వాహనాల్లో వచ్చి ఆర్టీసి బస్సులను ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రయాణీకులు వాపోతున్నారు. బస్సుల స ంఖ్యను పెంచితే మారుమూల గ్రామాలకు సైతం బస్సులను నడిపే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఆర్టీసి బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే వారి సంఖ్య పెరిగింది. గ్రామాలకు కూడా పూర్తి స్థాయిలో బస్సులను నడిపితే సౌకర్యంగా ఉండడంతో పాటు ఇబ్బందులు తొలగనున్నాయి.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు ప్రారంభం**

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. ఇరిగేషన్, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు మహాలక్ష్మి పథకాన్ని స్థానిక కొత్తబస్టాండ్ ఆవరణలో, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వ ఆస్పత్రిలోవారు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వివిధ వృత్తులరీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు వ్యయప్రయాసలు లేకుండా ఉచిత బస్‌సౌకర్యం కల్పించడంతో మహిళల్లో ఆనందం నెలకొందన్నారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకింద ఉన్న పరిమితి రూ.5లక్షలనుంచి ఇపుడు రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని ఇది పేదలకు మరింత ఆరోగ్య సేవలు అందించేందుకు ఎక్కువగా ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ కరణ్‌కుమార్, పిసిహెచ్‌ఎస్ వెంకటేశ్వర్లు, డాక్టర్లు కళ్యాణచక్రవర్తి, రవి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పార్వతి కొండానాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, తన్నీరు మల్లికార్జున్, సాముల శివారెడ్డి, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, సతీష్, గాయత్రి భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.



# రాయినిగూడెంలో పూరిగుడిసె దగ్ధం

*గరిడేపల్లి,డిసెంబర్ 10 ప్రభాతవార్త*



మండలంలోని రాయినిగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆదివారం పూరిగుడిసె దగ్ధమైంది. గ్రామానికి చెందిన మల్లెంపల్లి గుర్వయ్యకు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకుని పూర్తిగా తగులపడిపోయింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఇంటిలో ఉన్న నగదు, టివి, దుస్తులు, వస్తువులు పూర్గిఆ కాలిపోయాయి. సుమారు లక్షన్నర విలువగల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు గురవయ్య తెలిపారు. పేద కుటుంబానికి చెందిన గురవయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ఎస్ఐ సతీష్ రెడ్డి దమన కాండకు బలైన సూర్య నాయక్

**-ఎస్ఐ కొట్టడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ**

**-పోలీస్ స్టేషన్ నుండి పరారైన ఎస్ఐ**

**-దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో మృతదేహం**

**-ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు, బంధువులు**

**-అన్నదమ్ముల భూ వివాదంలో ఎస్ఐ అత్యుత్సాహం**

*చింతపల్లి ప్రభాతవార్త:*

అన్నదమ్ముల మధ్య ఏర్పడిన భూ వివాదంలో తల దూర్చిన ఓ ఎస్ఐ తమ్ముడి ఫిర్యాదుతో అన్నను విచక్షణా రహితంగా కొట్టడంతో మృతి చెందిన ఘటన ఆదివారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ పాలెం తాండలకు చెందిన సొంత అన్నదమ్ములు నేనావత్ సూర్య నాయక్, నేనావత్ బీమాకు మధ్య భూ వివాదం నెలకొంది. ఈ విషయమై తమ్ముడు బీమా అన్న సూర్యా నాయక్‌పై చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిని అదునుగా తీసుకున్న ఎస్ఐ సతీష్ రెడ్డి నేనావత్ సూర్య నాయక్(60)ను పోలీస్ స్టేషన్‌కు రప్పించి విచారణ పేరుతో విచక్షణా రహితంగా కొట్టడంతో స్పృహ తప్పిపడిపోయాడు. హడావుడిగా కుటుంబ సభ్యులు దేవరకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు. తమ్ముడు బీమా వద్ద భారీగా ముడుపుల తీసుకొని ఎస్ఐ సతీష్ రెడ్డి ఈ దారుణానికి పాల్పడ్డాడని, అందుకే చింతపల్లిలో ఉంటే పోలీస్ స్టేషన్‌పై దాడికి దిగుతారనే నెపంతో దేవరకొండ ఆసుపత్రిలో మృతిదేహాన్ని పెట్టి, కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా గేటుకి తాళం వేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లోనే ఇంత దారుణానికి ఒడి గట్టి, కనీసం పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఫోన్ చేస్తే స్పందించే పరిస్థితి లేదని, పోలీసులు ప్రజలకు రక్షకులా భక్షకులా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ మ్యాటర్‌లో తలదూర్చి ఓ గిరిజన వృద్ధుడిని కొట్టి చంపిన ఎస్ఐని విధుల నుండి తొలగించాలని, కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయం గురించి పూర్తి సమాచారం కోసం ప్రయత్నించగా ఎస్సై, సీఐ అందుబాటులో లేకుండా పోయారు.







# ఉత్తమ ప్రతిభకబర్చి జాతీయస్థాయికి ఎదగాలి

**-ముగిసిన రాష్ట్రస్థాయి యోగ పోటీలు**

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*



విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి జాతీయస్థాయికి ఎదగాలని గురుకుల ప్రిన్సిపల్ కె.నర్సింహ్మారెడ్డి అన్నారు. అదివారం పట్టణంలోని గురుకుల పాఠశాలలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకు నర్సింహ్మారెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయకి ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18న వెస్ట్‌బెంగాల్, కొల్‌కత్తాల్లో నిర్వహించే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్యదర్శి కె.ఇందిరారెడ్డి, అబ్సర్వర్ సతీష్, మాజీ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి నర్సిరెడ్డి, పిఇటిలు యుగేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, సురేందర్, నాగార్జున, ప్రేమ్‌చంద్, శాంతి, వివిధ జిల్లాల కోచ్‌లు, మేనేజర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలందరికీ అభయం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజలందరికీ అభయం, భరోసాఅని అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. ఆదివారం నేరేడుచర్ల మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్‌ఎస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగించి నిరుద్యోగం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పారని, అధికార దాహంతో మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బిసి బంధులాంటి ప్రభుత్వ పథకాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడటం వల్లనే ప్రజలు విరక్తి చెందారని, వారు చేసిన మోసాలకు ప్రజలు తమ ఓటు హక్కుద్వారానే తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు గోరుగంతం శ్రీనివాస్, శ్రీపాద శ్రీను, బాలరాజు, నగేష్, రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

*మోతె, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



మండల ప్రింట్ ప్రెస్ క్లబ్‌ను ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా అనంతుల యల్లయ్య, ఉపాధ్యక్షులుగా బత్తిని వెంకటేశం, లెగ్గిశెట్టి వెంకన్న, ప్రధాన కార్యదర్శులుగా జిల్లేపల్లి శివకృష్ణ, కారింగుల స్టాలిన్, కోశాదికారిగా కందిబండ గోపి, కార్యదర్శులుగా బానోతు నెహ్రూ, గునగంటి నాగరాజు, గౌరవ సలహా దారుగా పోటు ఉపేందర్‌రావు, గౌరవ అధ్యక్షులుగా కాంపాటి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సహచరమిత్రుల సలహాతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం కొర్లపాహడ్ గ్రామానికి చెందిన బయ్య బిక్షమయ్య అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటంబ సభ్యులను ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొని రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మి నరసింహస్వామి నిత్యకళ్యాణం ను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భువనగిరి నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్

**వలిగొండ, ప్రభాతవార్త :**

భువనగిరి 40 సంవత్సరాల చరిత్రను తిరగరాసి చరిత్ర విధంగానే భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కూడా చరిత్రలో మిగిలిపోయే విధంగా అభివృద్ధి పరుస్తానని నూతనంగా భువనగిరి శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వలిగొండ పట్టణ మహిళలు, ఉవత, నాయకులు, కార్యకర్తలు, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కుంభం మాట్లాడుతూ . భువనగిరినియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను ఆఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు పేరు పేరున రుణపడి ఉంటానని, భువనగిరిలో 40 సంవత్సరాల నుండి ఎగరని కాంగ్రెస్ జెండాను ఎగురవేయడం భువనగిరి చరిత్రనే మార్చేసిన ఘనత నాది కాదు .. మీది అని అన్నారు. మీరంతా నా మీద నమ్మకంతో నన్ను గెలిపించినట్లుగా నేను నిత్యం అందుబాటులో ఉంటూ మీకు సేవ చేస్తానని అన్నారు. ముఖ్యంగా సాగునీరు అందే బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, భీమలింగం కాలువల పనులు, రోడ్ల పనులను మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి పనులు చేపడతానని అన్నారు. నా స్వంత గ్రామం వలిగొండ మండలంలో 10వేల మెజార్టీ అందించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా పట్టణంతో పాఉట మండలంలోని అన్ని గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి అమలు పరుస్తానని అన్నారు. ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానని గుర్తుంచుకోండని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమ బాలనర్సింహా, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల క్రిష్ణయ్య, తుమ్మల యుగేందర్‌రెడ్డి, గరిసె రవి, బద్ధం సంజీవరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ్, సైదులు, నాగేష్, కాసుల వెంకన్న, గుర్రం లక్ష్మారెడ్డి, గుండు దానయ్య, ఎమ్మె మల్లేశం, కాంగ్రెస్ శ్రేణులు, కుంభం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# అధికారంలో ఎవరున్నా ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

### కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి

### సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

**భువనగిరి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజల తరపున పోరాడేది, ప్రజా సమస్యలపై పాలకులను నిలదిసేది, ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమే అని, గ్రామాలలో సిపిఎం కార్యకర్తలు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. అధికారంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ప్రజా సమస్యలపై పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజల తరపున పోరాడేది, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేది కేవలం కమ్యూనిస్టులే అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ప్రభుత్వ పథకాల అమలు విషయంలో శ్రద్ధ పెట్టకుండా, ఎన్నికల మేనిఫెస్టోలో అమలు కానీ వాగ్దానాలు ఇచ్చి మోసం చేసి అధికారం నుండి గద్దె దిగిన బీఆర్ఎస్ చరిత్రను ప్రజలు గమనించారు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను పగడ్బందీగా అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు లేకుండా ఉంటారని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తే మళ్లీ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితిలో లేరని సిపిఎం నాయకత్వం కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ చేరువలో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ.. యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేక పెండింగ్ సమస్యలు ఉన్నాయని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పటికైనా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా వ్యాప్త సమస్యలపై అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి, జిల్లా అభివృద్ధిపై చర్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. వీరితో పాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, పైళ్ల ఆశయ్య, రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, ఆనగంటి వెంకటేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కిమటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బొల్లు యాదగిరి, జెల్లెల్ల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసాచారి, ఎండి.పాషా, మాయ కృష్ణ, బబ్బూరి పోశెట్టి, మద్దెపురం రాజు, బోలగని జయరాములు, దొడ యాదిరెడ్డి, గంగాదేవి సైదులు, బండారు నరసింహ, ఎంఏ ఇక్బాల్, గడ్డం వెంకటేష్, వనం ఉపేందర్ పాల్గొన్నారు.



# మానవహక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**భువనగిరి ప్రభాతవార్త:**

దేశంలోని మానవహక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేషనల్ హూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమీషన్ రాష్ట్ర పిఆర్ఓ సయ్యద్ స్వేద ఇస్రత్ జాహాన్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్‌లు సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పహడీనగర్‌లోని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యాలయంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూనే, బాధ్యతలను కూడా గురించి మెలగాలని వారు కోరారు. గత దశాబ్ద కాలంగా దేశంలో, రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనలు అనేకం జరుగాయని, పౌర హక్కుల నాయకులను, ప్రజా సంఘాల నాయకులను నిర్భంధాలకు గురిచేసి, జైల్లో పెట్టారని వారన్నారు. ముఖ్యంగా మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలు సభ్య సమాజానికి సిగ్గు చేటని వారన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని, మహిళలకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇస్తియక్ అహ్మద్, ఉస్మాన్ అలీ, ఆసీమ్, గౌషియా బేగం, షాహెదా బేగం, రఫియా సుల్తానా, మల్లికా బేగం తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# పరిసరాల పరిశుభ్రతపై కళాజాత ప్రదర్శన



**అడ్డగూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

పరిసరాల పరిశుభ్రతలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, డీపీఆర్వో ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పలు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఆటపాటలతో కళాజాతాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు మా పల్లె శంకర్, రాచకొండ రంగన్న, బోనాల నరేందర్, గుండెల లింగస్వామి, మైసల సురేష్, భూపతి సిద్దులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి, కుంభంలను సన్మానించిన పోత్నక్ ప్రమోద్ కుమార్



**భువనగిరి ప్రభాతవార్త:**

హైదరాబాద్ సచివాలయంలో రోడ్డు భవనాలు అండ్ సినిమా ఆటోగ్రాఫీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి కోమటిరెడ్డి ఆధ్వర్యంలో రోడ్లు భవనాలు తెలంగాణ రాష్ట్రంలో మెరుగుపరిచి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. అదేవిధంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందని ప్రమోద్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# సచివాలయంలో పదవీ భాద్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి





ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, కుందూరు జయవీర్, బాలూనాయక్, కంభం అనిల్ కుమార్‌రెడ్డి, రోడ్లుభవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర, సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ అశోక్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు మంత్రికి శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, హెరిటేజి భవనంగా ఉన్న శాసనసభ పాత భవనాన్ని పునర్ వ్యవస్తీకరించి దానిలో శాసన మండలి కార్యకలాపాలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న సిఎల్‌పి, ఇతర పార్టీల కార్యాలయాలున్న భవనాన్ని తొలగించి పబ్లిక్ గార్డెన్ నుండి లలితా కళా తోరణం వరకు సుందరీకరణ చేసి అసెంబ్లీ ప్రాంగణాన్ని ఒక ఉత్తమ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్నట్టు వివరించారు. ఈ విషయంలో మరి కొన్ని రోజుల్లో ముఖ్యమంత్రి, శాసన మండలి చైర్మన్, సంబంధిత అధికారులతో కలసి పరిశీలించనున్నట్టు అన్నారు. రాష్ట్రంలోని రహదారులన్నింటినీ నెలరోజుల్లోగా పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు పేర్కొన్నారు. రానున్న వంద రోజుల్లో తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రకటించారు. నిన్న సి.ఎం ప్రారంభించిన మహాలక్ష్మి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలనుండి అద్భుతమైన స్పందన వస్తోందని తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి న్యూ ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్గరీని కలువనున్నట్లు, అదేవిధంగా తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేసేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు.

### తొలిరోజు సంతకం చేసిన ఫైళ్ల వివరాలు...

నల్గొండ జిల్లాలో నల్గొండ నుండి ముషంపల్లి మీదుగా ధర్మాపురం వరకు రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా మార్చేందుకు రూ.100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గంలో లింగంపల్లి నుండి దుగ్యాల రోడ్డును రూ. 4.15 కోట్ల వ్యయంతో స్ట్రెంతేనింగ్ చేయడం. రాష్ట్రంలో 14 స్టేట్ రోడ్లను జాతీయ రహదారులుగా అప్-గ్రేడ్ చేయడం. వీటిలో మల్లెపల్లి-నల్గొండ రహదారి, రీజినల్ రింగ్ రోడ్ సౌత్ వైపు ఉన్న చౌటుప్పల్,- ఆమనగల్ -షాద్‌గర్-సంగారెడ్డి రహదారి తదితర రోడ్లు ఉన్నాయి. హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవేను ఆరులైన్ల రోడ్డుగా మార్చడం. నకిరేకల్-నాగార్జున సాగర్ మార్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడం. హైదరాబాద్-కల్వకుర్తి జాతీయ రహదారి 765లోని ఒక సెక్షన్ మార్గాన్ని నాలుగు లైన్లుగా మార్చడం. తెలంగాణా రాష్ట్రానికి కేంద్ర రోడ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులను అధికంగా కేటాయించేందుకు ప్రతిపాదనలు. మరో రెండు పరిపాలనా సంబంధిత ఫైళ్లపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంతకాలు చేశారు.



# అన్నదాతలను హడలెత్తిస్తున్న దొంగలు

- -150 మంది రైతుల విద్యుత్ కేబుల్ వైర్లు చోరీ
- -వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలంటే మహిళలు భయాందోళనలకు గురి
- - పోలీసులు రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కన్నీటి వేడుకోలు





డిస్ట్రిబ్యుటర్-7 కాలువ వెంబడి రైతులు అమర్చుకున్న మోటార్లలు

**పెద్దఅడిశర్లపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త:** కాలం కలిసిరాక వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాల వలన పంటల దిగుబడి రాక ప్రతి ఏటా రైతులను కాలం దెబ్బతీస్తుంటే..ఇది చాలదన్నట్టు రూపాయి రూపాయి కష్టపడి కూడబెట్టి వ్యవసాయ బావులకు,కాలువ వెంబడి మోటర్లుకు బిగించుకున్న విద్యుత్ కేబుల్ వైర్లను రాత్రికి రాత్రి దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో డిస్ట్రిబ్యుటర్-7 కాలువ వెంబడి ఆదివారం నాడు చోటుచేసుకుంది,భాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ బావులు,కాలువ వెంబడి ఉన్న మోటర్లు,విద్యుత్ కేబుల్ వైర్లను ఒకే రోజున 150 మంది రైతులకు పైగా విద్యుత్ కేబుల్ వైర్లను దొంగలు దొంగిలించిన సంఘటన మండలంలోని రైతులను కలవరపరుస్తుంది,గతంలో కూడ ఇదే కాలువ వెంబడి అమర్చుకున్న చాల మంది రైతుల మోటార్లను కూడా దొంగలు దొంగిలించిన సంఘటనలు మండలంలో ఉన్నాయని రైతులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు,ఒక్కో విద్యుత్ మోటార్ ఖరీదు 20-25వేలు, 3వేలు విలువ చేసే విద్యుత్ కేబుల్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లడంతో రైతులను ఆర్థికంగా నష్టపరచడంతో పాటు చాలా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు, రైతులు దొంగతనాలు జరిగిన ప్రతిసారి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది,కానీ నేటి వరకు కూడా దొంగల బీభత్సం రోజురోజుకు రెచ్చిపోతున్నారు,కానీ పోయినటువంటి మోటర్లు ఏ ఒక్క భాధిత రైతులకు తిరిగి అందిన దాఖాలు లేవని రైతులు కన్నీళ్లు పెట్టుకోవడం జరుగుతుంది,మహిళలు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలంటేనే భయాందోళనలకు చెందుతున్నారు,రైతులు ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలాన్నికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భాదిత రైతులు తెలిపారు.రాత్రివేళ్లలో వచ్చే దొంగల నుండి రక్షంచమని పోలీసులను వేడుకోవడం జరుగుతుంది.

# స్వాతి నక్షత్రం గిరిప్రదక్షిణలో అధిక సంఖ్యలో భక్తులు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రము స్వాతి సందర్భంగా ఆలయ అర్చకులు అష్టోత్తర శత ఘట అభిషేకం నిర్వహించారు. స్వాతి నక్షత్రం పురస్కరించుకొని భక్తులు స్వామివారి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం ఆదివారం సెలవు దినం కావడంతో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి



ఆలయానికి భక్తులు పోటెత్తారు. లక్ష్మీ పుష్కరిణి సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు కళ్యాణ కట్ట ప్రాంతాలు భక్తులతో నండిపోయాయి. కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపాలలో అధిక సంఖ్యలో వ్రతాలు నిర్వహించారు. కార్తీక మాసంలో యాదాద్రిలో ప్రతిసారి అధిక సంఖ్యలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం ఆనవాయితీ కాగా ఆదివారం ఒక్కరోజే 1594 సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు సర్వదర్శనానికి సుమారు మూడు గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి గంటన్నర సమయం పట్టింది. రాష్ట్ర





నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి ఆలయానికి ఆదివారం ఒక్కరోజే వివిధ కైంకర్యాల నుంచి రూ.1,09,40,868( ఒక కోటి తొమ్మిది లక్షల నాలపై వేల ఎనిమిది వందల ఆరవై ఎనిమిది రూపాయలు) ఆదాయం వచ్చినట్టుగా ఆలయ అధికారులు తెలిపారు.



## వైభవోపేతంగా అలివేలు మంగ, పద్మావతిసమేత వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం




పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :

వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామంలో అలివేలు మంగపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థాన 26వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వేదపండితులు మంత్రోత్సవాలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణం ముందు ఆలయ ప్రాంగణంలోని పురవీధుల గుండా ముత్యాల పల్లకీపై ఊరేగింపు నిర్వహించారు. భక్తి పారవశ్యంతో పల్లకిని తాకి పరవశించి పోయారు. స్వామి వారి అమ్మవార్లకు పైళ్ల సంజీవరెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి అమ్మవార్లకు జిలకర్ర బెల్లం పెట్టి నిర్వహించిన కళ్యాణ్ని తిలకించిన భక్తులు ఆనంద డోలికల్లో తేలియాడారు. ఈ కళ్యాణానికి జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ .. శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాటు మీ అందరి ఆశీస్సులతో భువనగిరి ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం స్వామి కళ్యాణానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొగిలిపాక నర్సింహ్మా, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి, ఉపేందర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, చెరువు శివయ్య, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం



భువనగిరి ప్రభాతవార్త:

మై మాన్విత పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను ఐదు కథలను సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు కాలేరు లక్ష్మణ్ అర్చన, పాదరాజు రాఖేశ్ స్వాతి, పోతుగంటి వెంకటేశ్వర్లు భవాని, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామ్యేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మోత్కూరు నాయకులు

మోత్కూర్ ప్రభాతవార్త:

తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికైన మందుల సామ్యేల్‌ని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మోత్కూర్ మున్సిపాలిటీ నాయకులు కూరెళ్ల ఉప్పలయ్య, మోత్కూరి సురేష్, కూరెళ్ళ కృష్ణ, కూరెళ్ళ నవీన్, కూరెల్ల ఉదయ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన చెక్కల చందు మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు చెక్కల సంపత్‌కు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జింకల ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో నేటి నుండి బొత్త ఫౌండేసన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీశైలం, బచ్చల మల్లయ్య, కుకుట్ల ఇస్తారి, బొత్తరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వరం...మహాలక్ష్మి పథకం

మహిళా సాధికార దిశగా తొలి అడుగు

శాసనసభ్యులు మందుల సామేలు



తుంగతుర్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

మహిళలకు వరం మహాలక్ష్మి పథకమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం నియోజకవర్గ స్థాయిలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలో ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రతి మహిళ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్‌లో ఉచితంగా సురక్షితంగా తెలంగాణంతట ప్రయాణం చేయవచ్చని మహిళ సాధికారత దిశగా తొలి అడుగు మహాలక్ష్మి పథకమని అన్నారు. ముందుగా జెండా ఊపి బస్సును ప్రారంభించి మహిళలతో పల్లె వెలుగులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో డిఎం సురేందర్, పిడి కిరణ్‌కుమార్, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎంపిటీసి హర్షిణి

రామన్నపేట, డిసెంబరు10 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని స్దానిక ఎం.పి.టీ.సి వనం హర్షిణీచంద్రశేఖర్ ఆదివారం ఆయన నివాసంలో కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అందుకొని నల్లగొండ ఉమ్మడి జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలని కోరినట్లు తెలిపారు. మండలంలో పెడింగ్లో ఉన్న రోడ్ల రిపేరును త్వరితగతిన పూర్తి చేయించాలని కోరగా మంత్రి కోమటిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.



## యాదాద్రీషుని సేవలో ఆంధ్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## బాధిత కుటుంబాలకు ఉపసర్పంచి పల్లె ప్రవీణ్ గౌడ్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవలే మరణించిన గొర్ల బాలయ్య కుటుంబానికి రూ.5వేలు, బోయిని నారాయణ కుటుంబానికి రూ.5వేలు, 50 కేజీల బియ్యం వారి కుటుంబాలకు ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ అందజేసి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అకాలంగా మరణించిన పేద కుటుంబాలకు అండగా ఆర్థికంగా తనవంతు సహాయం చేసి, మనోధైర్యం అందించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం సిద్దిరాములు, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, కటకం పెద్ద వెంకటేశం, కొండం రాజు, కటకం స్వామి, చిన్న వెంకటేశం, కోండం రాజు, గొర్రెంకకల శంకరయ్య, బత్తెమ్ సిద్దిరాములు, బత్తేం కనకరాజు, శ్రీశైలం, నీల మహేష్, సాయి, తుంగ అక్షయ్, భాను ఉపేందర్, కిరణ్ పాల్గొన్నారు.



## శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ప్రముఖులకు ఆహ్వానం

మోత్కూర్ ప్రభాతవార్త:

ఐఎస్ఓ గుర్తింపు పొందిన సాహిత్య, సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళా వేదిక తరుపున ఈ నెల 16, 17వ తేదీన శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నందు జరుగు కార్యక్రమానికి పలువురు ప్రముఖులు డాక్టర్ బాలకృష్ణ కుర్వే ఇండియన్ ఇనిస్ట్యూట్ ఫర్ పీస్ డిసర్మమెంట్ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ నాగపూర్ అధ్యక్షులు, వట్టేపల్లి భారతి ప్రముఖ సామాజికవేత్త, ఉమ మహేశ్వర్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్, తుమ్మ సత్యనారాయణ మాజీ లైబ్రరీ అసోసియేట్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్, కొండ సహదేవ్ స్పెషల్ స్పోర్ట్స్ అకాడమీ మెంబర్‌ను శ్రీశ్రీ కలావేదిక తెలంగాణ యువజన అధ్యక్షులు కొంపల్లి నేతాజీ ఆహ్వానించి, వారి చేత ఆహ్వాన బ్రోచర్ ఆవిష్కరించారు.



# సినీ ఫక్కీలో చోరీ

## దృష్టి మరల్చి డబ్బులు దొంగతనం చేసిన మోసగాళ్ళు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

సనిమాలలో చూపించే మోసాలను అవపోసన పట్టిన కొందరు దొంగలు సినీ ఫక్కీలో ఒక వృధ్ధుని వద్ద నుండి డబ్బులు దొంగతనం చేసిన ఘటన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్నతుమ్మలగూడెం అవులోని బావి గ్రామానికి చెందిన కన్నెబోయిన యాదయ్య తం డ్రి రామయ్య వయసు 62 సం॥లు, వృత్తి .వ్యవసాయం శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఎస్‌బిఐ బ్యాంకు నుండి తన ధాన్యం డబ్బులు రూ.2,25,000/- డ్రా చేసుకుని ఒక కవర్‌లో పెట్టుకుని వెళుతుండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు తన వద్దకు వెళ్ళి సదరు వ్యక్తి షర్టు, ధోతీలపై ఉమ్మివేసి ఎవరో ఉమ్మినారని చెప్పి కడుక్కోమని అతని దృష్టి మరల్చి దగ్గరలోని బేకర్ హాట్ వద్దకు తీసుకువెళ్ళి నీళ్ళు అందించి కడుక్కుంటుండగా కుర్చీపైన పెట్టిన డబ్బులను మోసపూరితంగా మాయం చేశారు.విషయం తెకలుసుకున్న యాదయ్య వెంటనే తేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.

# ఘనంగా డ్యాం శంకుస్థాపన దినోత్సవం

*నాగార్జునసాగర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగగర్‌కు నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసి 68 సంవత్సరాలు పూర్తయి 69వ వసంతంలోకి అడిగింది. ఈసందర్భంగా నాగార్జునసాగర్ పైలాన్ పిల్లర్ పార్కులో నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన పిల్లర్‌ను పువ్వుల మాలలతో అలంకరించినారు. అనంతరం డ్యాం అది కారులు, సిబ్బంది, స్థానికులు, ఎస్పీఎఫ్ సిబ్బంది డ్యామ్‌లో పనిచేసిన విశ్రాంత సిబ్బంది ఆనాటి ఇంజనీర్లకు ఘన నివాళి అర్పించారు. డ్యాం అది కారులు డ్యాం తొలి ఇంజనీర్ మీర్ జాఫర్ అలీకి, కార్మిక స్థూపం వద్ద పూలమాల వేసిఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ మల్లిఖార్జునరావు, డిఈ సుదర్శన్, డిఈ సత్యనారాయణ, జేఈలు, ఎస్‌పిఎఫ్‌ఆర్‌ఐ బాస్కర్,శ్రీను, రాములు, సాంబశివరావు, జంగయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసైల్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ లాంచ్

*ఆలేరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ పరిధిలో ప్రసయిల్ ఇన్ఫ్రాప్రైవేట్ లిమిటెడ్ వారి రాజ్ సాయి ఫేస్ 2 వెంచర్‌ను చైర్మన్ బి. ప్రసన్న కుమార్ జ్యోతి ప్రజ్ఞ వెలిగింది బ్రౌచర్ లాంచ్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 30 ఎకరాల వెంచర్‌ను గేటెడ్ కమ్యూనిటితో 100 శాతం వాస్తు క్లియర్ టైటిల్, డిటీసీపి పర్మిషన్‌తో అత్యాధునిక హంగులతో, సువిశాల వాతావరణంలో ఉందని అన్నారు. యాదాద్రికి సమీపంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారికి అతి దగ్గరలో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసయిల్ ఇన్ఫ్రా ఎండి నటరాజ్, మల్లికార్డున్‌రెడ్డి, శేషాద్రి, చంద్రు క్యాసగళ్ల, అరుణ్, భగత్, చంద్రశేఖర్, మధు, మోహన్‌బాబు, శ్యామ్‌ప్రసాద్, ఉపేందర్, ఉపేంద్ర, శ్రవన్‌రెడ్డి, రామరావు, వరలక్ష్మి, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులు ఉండవు

## - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*మునుగోడు డిసెంబర్ 10 ప్రభాతవార్త*



మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు ఉండవని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు ఏకగ్రీవ తీర్మానానికి మద్దతు పలికారు.రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా మునగోడు నియోజకవర్గానికి కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కి మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఘనస్వాగతం పలికారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లరి ్పంచారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లా డుతూ ప్రతి కార్యకర్త కృషితోనే గెలుపొందానని అన్నారు.మునుగోడు ప్రజలు,కార్యకర్తల తరపున మంత్రిపదవి చేపట్టిన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అభినందనలు తెలియజేశారు.నేడు తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు.మునుగోడులో కాం గ్రెస్ కార్యకర్తల చెమట చుక్కల ఫలితమే 40వేల మెజార్టీ అన్నారు.ఉదయ సముద్రం, కిష్టరాయినిపల్లి, చర్లగూడెం ప్రాజెక్ట్‌లుపూర్తి చేయడమే ప్రథమ లక్ష్యం అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా రోడ్ల వెంట పచ్చదనం కనిపించేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.భూనిర్వాసితులకు వంద శాతం న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, జడ్‌పిసీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంపిపి కర్నాటి స్వామియాదవ్,జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి కళ్యాణచక్రవర్తి, డిప్యూటి తహసిల్దార్ నేలపట్ల నరేష్ ప్రజా ప్రతినిధులు ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంజియుకు మరో రెండు బంగారు పథకాలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రి వేదికగా జరుగుతున్న అంతర విశ్వవిద్యాలయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2023-24 పోటీలలో భాగంగా ఎంజియుకు ప్రాతినిధ్యం వహిస్తున్న 63 కేజీల, 73 కేజీలు రెండు విభాగాలలో సాయి వికాస్ డిగ్రీ కాళాశాల కోదాడ విద్యార్ధి శివ లింగేశ్వర సాయి బంగారు పథకాలను సాధించారు.జనవరి 24 నుండి 27 వరకు లవ్లీ ప్రొఫెషనల్ యునివర్సిటీ జలంధర్ వేదికగా జరుగనున్న ఇంటర్ జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో లింగేశ్వర సాయితో పాటు కోదాడ కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్ధి మొక్షజ్ఞ సాయి మరియు ఎస్ వేణుగోపాల్‌లు అర్హత సాధించి ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి,రిజిస్ట్రార్ అలువాల రవిలు తెలిపారు.విశ్వవిద్యాలయ విద్యార్ధులు ఇదే విధంగా అన్ని రంగాలలో కూడా రాణించాలని, జాతీయ స్థాయిలో ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్న విద్యారు ధలను అభినందించి వారి గెలుపును వారు ఆకాంక్షించారు ఇది విశ్వ విద్యాలయానికి ఎంతో గర్వకారణమని అన్నారు.విద్యార్ధులు మరింత శ్రద్ధాశక్తులతో క్రమశిక్షణతో సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.క్రీడాకారులను మలచడంలో మరియు ప్రోత్సహించడంతో చొరవ చూపిస్తున్న అధికారులను వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థుల వెంట ఎంజియు స్పోర్ట్స్ సెక్రటరి ఉపేందర్ రెడ్డి, డా॥శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ కోశాధికారిగా కంచర్ల మహేందర్ నియామకం



**కేతేపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో సిఆర్‌పిల సంఘం రాష్ట్ర నూతన కమిటీని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దుండిగల్ యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నల్లగొండ జిల్లా నుండి జెపిహెచ్‌ఎస్ చెరుకుపల్లి పాఠశాలో క్లస్టర్ రిసోర్స్ సర్సన్‌గా విధులు నిర్వహిస్తున్న కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన కంచర్ల మహేందర్‌ని రాష్ట్ర కోశాధికారిగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సిఆర్‌పిల సంఘం కోశాధికారిగా మరియు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ త్వరలోనే సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మా వంతు కృషి చేస్తాం అని తెలియజేశారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సిఆర్‌పి లందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్ళి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాం అని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని కోరారు.

# మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్

**కేతేపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బయ్య బిక్షమయ్య యాదవ్ మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నాగయ్య, సీనియర్ నాయకులు బీరోలు ఉపేందర్‌రెడ్డి, సీతారంరెడ్డి, కడియం జానకిరాములు, ఎండి యూసుఫ్,రాజశేఖర్,మహేష్, సతీష్ తదితరులు ఉన్నారు.



# మృతుల కుటుంబాలకు చేయూత

## ...పద్మశాలి సంఘం

*చండూరు,10డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన నిరుపేద పద్మశాలి కటుంబాలు తిరందాసు రామచంద్రం, జోగు సరోజన కుటుంబాలకు 150 కెజిల బియ్యం ఆదివారం అందజేశారు. ఈకార్య క్రమంలో చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం భిక్షమయ్య,ఉపాధ్యక్షులు పున్న ధర్మేంద్ర, కార్యదర్శి గంజి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, రావిరాల ఓంకారం, చెరిపల్లి రమేష్, రాపోలు సత్తయ్య, చెరిపల్లి అంజయ్య, గంజి వెంకటేశం, ఏలె సూరయ్య, ఉభయ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, పాల్గొన్నారు.

# బాలు నాయక్‌కు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

చింతపల్లి ప్రభాతవార్త:



దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలు నాయక్ శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసి దేవరకొండకు విచ్చేస్తున్న సందర్భంగా మార్గమధ్యలో చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల, కుర్మేడు, చింతపల్లి గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలలతో స్వాగతం పలుకుతూ శాలువాలతో సన్మానించి, బాణసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించిన దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని బాలు నాయక్ అన్నారు. ప్రజలు నిరంకుశ పాలనకు చమగీతం పాడారని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలు నమ్మి గెలిపించారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రెండు అమలు చేశామని, మిగితా హామీలను త్వరలో నెరవేరుస్తామని బాలు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి ఇంతటి విజయాన్ని అందించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానన్నారు. వారి వెంట చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహా రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, కొర్ర రాంసింగ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష బిల్వార్చనకు ఏర్పాట్లు పూర్తి

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 10 ప్రభాతవార్త



హుజూర్‌నగర్‌లోని శ్రీభీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా స్వామివారికి సహస్ర బిల్వార్చన,లక్ష బిల్వార్చన జరుపుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,ఆలయ చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం పూర్తవుతున్న సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారు జామునుండి వస్తారు కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.దేవాలయ ప్రాంగణంలో మహిళలు దీపాలు వెలిగించుకొనేందుకు ప్రాంగణాన్ని సిద్ధం చేశామని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఆలయ కమిటి సభ్యులు,దేవాలయ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: అదినారాయణ


మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త



భగవాన్ సత్యసాయి సేవా సమితి మిర్యాలగూడ వారి అధ్వర్యంలో మహిళలకు అందిస్తున్న ఉచిత బ్యూటిషియన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సభ్యులు చిల్లంచర్ల అదినారాయణ అన్నారు. అదివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో మిర్యాలగూడ సమితి అధ్వర్యంలో 50మంది మహిళలకు బ్యూటిషన్ కోర్సులను అయన ప్రారంభించారు. అనం తరం అయన మాట్లాడుతూ ప్రతి ఏడాది సంస్థ అధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణలు కల్పించి మిషన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేవతి, శ్రీనివాస్, సరిత పాల్గొన్నారు.

## పాపయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న చిరుమర్తి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మంద పాపయ్య అనారోగ్యం తో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.

## దూదిమెట్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆదివారం ఆయనకు శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, చెర్వుగట్టు ఆలయ మాజి డైరెక్టర్ గడ్డం పశుపతి, వేముల నర్సింహ్మా, జాల సైదులు, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి చేయూత పథకం ప్రారంభం

-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు డిసెంబర్ 10 ప్రభాతవార్త




నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరు గ్యారంటీలలో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆయన ప్రారంభించారు.ఆపద కాలంలో కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్సకోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.అనంతరం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని మునుగోడు సెంటర్‌లో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మహిళలతో కలిసి ప్రయాణం చేశారు.బస్సులో ప్రయాణిస్తూ పథకం ఎలా ఉందని మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో పేదల ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి,ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి కళ్యాణచక్రవర్తి, ఆర్టీసి డిపోమేనేజర్ రామ్మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ నేలపట్ల నరేష్,మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ శంకుస్థాపన దినోత్సవ వేదికలో అలరించిన దండు నాగేశ్వర్‌రావు గాన కచేరి

నాగార్జునసాగర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ డ్యాం శంకుస్థాపన దినోత్సవం సందర్భంగా పైలాన్ పిల్లర్ పార్క్‌లో ఆదివారం ప్రాజెక్టు అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కళాకారుడు, జూనియర్ ఏఎన్ఆర్, శ్రీ విఘ్నేశ్వర్ కళా పరిషత్ వ్యవస్థాపకుడు దండు నాగేశ్వర్‌రావు కళాబృందం ఆధ్వర్యంలో గానకచేరిని ఏర్పాటు చేశారు. సాగర్ డ్యాం గొప్ప తనాన్ని చాటిచెప్పే గీతాలను దండు నాగేశ్వర్‌రావు ఆలపించారు. తెలుగు హిందీ భాషల్లోని అనేక గీతాలను ఆలపించారు. ఈ వేదికపై పలువురు నాగేశ్వర్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయకులు నాగూర్ బి, మధుశ్రీ, రమేష్ బాబు, చంద్రమౌళి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సోమప్పకు భక్తుల పాదయాత్ర

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త

పవిత్ర కార్తీకమాస త్రయోదశి పురస్కరించుకొని అదివారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన దత్తాత్రేయ భక్త బృందం సోమప్పకు పాదయాత్ర చేపట్టారు. గణేష్ మార్కెట్ వినాయక దేవాలయం నుండి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామం వరకు సుమారు 15 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేశారు. అనంతరం పురాతన శివాలయంలో కొలువుదీరిన సోమప్ప స్వామిని దర్శంచుకున్నారు. కృష్ణానంద గురుస్వామి అశీస్సులతో భక్తులు పాల్గొన్నారు. దాతలు రచ్చ బాలనర్సయ్య, సత్యనారాయణ, మధులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## కొప్పెర శ్రీనివాస్ ముదిరాజ్ మృతి బాధాకరం

-పాడే మోసి మానవత్వం చాటుకున్న సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని కొప్పెర శ్రీనివాస్ ముదిరాజ్ మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచర్ల గిరి అన్నారు. ఆదివారం శ్రీనివాస్ ముదిరాజ్ అంతిమ యాత్రలో ఆయన పాల్గొని పాడే మోసి కన్నీరు మున్నీరైనారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొనేవారని గ్రామ ప్రజలందరూ ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గ్రామంలోని ప్రజలందరితో కలిసి మెలిసి ఉండే వారని, ప్రజలందరికి నోట్లో నాలుక లాగా మెదిలేవారని ఆయన అన్నారు. చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా కొప్పెర శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన తెలిపారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 10 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం సుర్వి నర్సింహాగౌడ్-మంజుల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అద్యక్షులు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, అంతటి రాము, గుత్తికొండ సుదీర్, తూర్పునూరి నాగరాజు, అనంత రామయ్య, చౌదరి కిలారి, రమణ, మాదాని సంపత్ తదితరులున్నారు.